యేసుక్రీస్తు అందరికీ ప్రభువు

CHRISTAVANAADU TELUGU FORTNIGHTLY
CIRCULATED IN ANDHRA PRADESH

APTEL 09294/01/1/2006-\TC


# క్రైస్తవనాడు

**ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక**


విశాఖపట్నం | సంపుటి : 1 | సంచిక : 6 | ఎడిటర్ : వై. కనకరాజు | నవంబర్ 1-15 | పేజీలు : 8 | వెల : రూ. 5/-


**ప్రభువైన యేసుక్రీస్తును ఆశ్చర్యకరునిగా వర్ణిస్తూ వ్రాయబడిన ఈ వ్యాసం చదివి మీ అభిప్రాయాలను తెలియజేయండి.**



## ఆశ్చర్యకరుడు

**ప్రభువా, నీవు మహాత్యము గల వాడవు. ఆశ్చర్యకార్యములు చేయు వాడవు. కీర్తన 86:9.**

ప్రపంచ జనాభాలో అధిక శాతం దేవుడు ఆశ్చర్యకార్యములు చేయు వాడని నమ్ముదురు. మానవులు చేయలేని, చేయజాలని ఆశ్చర్య కార్యములు దేవుడొక్కడే చేయగల రని ఆస్తికులు (దేవుని నమ్మినవారు) సంపూర్ణముగా విశ్వసించుదురు. మనవైతే అటువంటి శక్తిగల కార్యములెన్నో ప్రభువైన యేసుక్రీస్తు చేసినట్లు బైబిలునందు ముందుగా వ్రాయించిన దేవునికి స్తోత్రములు చెల్లింపబద్ధులము. మానవాతీత ముగా చేయబడిన, కనబడిన కార్యమేదైనా ఆశ్చర్యకరమే. యేసుక్రీస్తు తన బ్రతుకు కాలంలో చేసినటువంటి ఆశ్చర్యకార్యాలు తలంచుటే ఈ వ్యాస ముఖ్యోద్దేశము.

**ఆయన మాత్రమే ఆశ్చర్య కార్యములు చేయువాడు.**
**కీర్తన 72:18**

పై దేవుని మాట మన ప్రభువైన యేసుక్రీస్తు నందు సంపూర్ణముగా నెరవేరిందని మనకు తెలుసు. యేసుక్రీస్తు చేసిన అనేక ఆశ్చర్య కార్యములు నేటి దినాలలో ఘనంగా మనచే ప్రకటించబడుచున్నాయి. ఎందరో అలా చెప్పబడిన వాటిని నమ్మి ఆయనకు శిష్యులుగా మారుతున్నారు. మనమును అలాగుననే నమ్మి ఆయనను వెంబడిస్తున్నాము. ఆయనను గూర్చి బైబిలు నందు వ్రాయబడిన అనేక మాటలను సద్విమర్శ చేయువారును కలరు. సద్విమర్శ చేయువారు, బైబిలును చదివి విమర్శనా పుస్తకములు వ్రాస్తున్నారు. చదువకుండా విమర్శించలేరు. సద్విమర్శ చేయువారును, ప్రేమించువారును బైబిలు చదువుచున్నారు.


2వ పేజీలో...


## 50వ జన్మదినాన కూడా మందిరం ప్రతిష్ఠించిన యేసుక్రీస్తు మనసున్న

# బిషప్ డా॥ కె. జాన్‌పీటర్



50 సంవత్సరముల జీవితంలో అనేకమందిరాలు ప్రతిష్టించి క్రీస్తునందు సామాన్యునిగా ఉంటూ... అసామాన్యునిగా, ఆశ్చర్యకరునిగా కనిపించే ప్రార్థనా పూర్వక జీవన విధానం బిషప్ డా॥ కె. జాన్‌పీటర్ సొంతం! సేవా తత్పరత విషయంలోనూ, సహాయ సహకారాలు అందించు విషయంలోనూ రాష్ట్రాలు దాటిన కీర్తికలవారు. ఎల్లలు లేని విధంగా ఆయన జీవనం సాగాలని నిరంతరం దేవుని ప్రార్థించే సహచరులు కలిగినవారు. ఆయన కీర్తికి కారణం హృధయమందు ప్రేమ, నోట జీవవాక్యం, యదార్ధత, మాటిచ్చి నిలుబెట్టుకొనే నైజం ఆయన సొంతం. ఆ హృదయ యదార్దతనే మన ప్రభువైన యేసుక్రీస్తును, తండ్రియైన దేవుడును ఇష్టపడుదురని బైబిలు చదివిన వారికి తెలియని విషయం కాదు. ఆయనచే సహాయం పొందువారును అదే యదార్దతను దేవుని ఎడల కలిగి ఉండాలి. దేవునికి మరుగైనది ఏదియు లేదు. మందిరాలు ప్రతిష్టించి, కాపరులను, సేవకులను బలపర్చుతూ, క్రీస్తునందు వారిని ఐశ్వర్యవంతులుగా తీర్చిదిద్దు వాక్య వివరణ, వాక్యప్రకారం హెచ్చరికలే ఆయన విజయరహస్యం అని ఆయననెరిగినవారు సులువుగా గ్రహించవచ్చు. క్రీస్తుకు కలిగిన మనసును బట్టి ఆయన చేయవలసింది తన వంతు బాధ్యతగా చేసి, సహాయం పొందువారిని దేవునికి అప్పగించు ఆయన విధానం ఆలోచించువారికి ఆశ్చర్యమే.

దేవునికి అప్పగింపబడిన తరువాత వారిలో నిజాయితీ, యదార్ధత కలిగి ఉండాలని ఆయన పదే పదే హెచ్చరించుటకు కారణం వారు తీర్పులోనికి రాకూడదనే ప్రేమ మాత్రమే! ఎందుకనగా **జీవము గల దేవుని చేతిలో పడుట భయంకరము. హెబ్రీ 10:31**


8 వ పేజీలో...


**సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం**

(మొదటి పేజీ తరువాయి...)

ప్రేమించువారు చదువుచున్నారంటే ఆయనను మరెక్కువగా తెలుసుకొని, తమ జీవితాలను ఆయనకై అంకితం చేయుట కొరకే అనే నిజం మనకు తెలుసు. ప్రేమించువారు బైబిలు చదువుట, అనేకులకు ప్రకటించుట సాధారణ విషయం. సద్విమర్శ చేయువారు బైబిలు చదివితే గాని విమర్శించలేరు. విమర్శించుటకైనా బైబిలు చదవాలి. విమర్శించు మిష చేతనైనా బైబిలును చదివింపజేస్తున్న యేసుక్రీస్తు ఆశ్చర్యకరుడే సుమా! ఆవిధంగానైనా క్రీస్తు ప్రకటింపబడుచున్నారు. అందుకు మనం సంతోషించాలి. విమర్శలకు తగు జవాబులు ఇచ్చుటకు బైబిలును (యేసుక్రీస్తు) మరెక్కువగా చదివి గ్రహించు అవకాశాన్ని ఇచ్చు వారందరిని మనం ప్రేమించాలి, విమర్శకుల కొరకు మనం ప్రార్థించాలి. సాత్వికముతో సమాధానములు చెప్పి వారిని ఆలోచింప జేయాలి. వాక్యమనే విత్తనము వారి హృదయాలలో నాటువారిగా మన మాటలు, జవాబులు ఉండాలి. అలా నాటే ప్రతి విత్తనము ఫలింపజేయు సమర్థుడు దేవుడే. ఆ నాటువారిలో మీరు, నేను ఉండాలి. అప్పుడే గురువుకు (క్రీస్తు) తగ్గ శిష్యులము అనిపించుకొంటాము. క్రీస్తును పోలి నడుచుకోవడమంటే ఇదే సుమా! శరీరధారులుగా మరే విషయంలోను క్రీస్తును పోలి నడువలేము. ఏదైనా ఒక విషయంలోనైనా తొట్రిల్లుతాము. మనం లోకంలో ఉన్నాము. ఇక్కడున్నదంతయు శరీరాశ నేత్రాశ, జీవపుడంభము అధికము కాబట్టి దేవుని మహాకృప వలన మనకు అనుగ్రహించబడిన క్రీస్తునందు మన జీవితాలను భద్రము చేసుకొందాము.

ఆయన మహిమ గల నామము నిత్యము స్తుతింపబడును గాక. సర్వభూమియు ఆయన మహిమతో నిండి యుండును గాక – ఆమెన్. ఆమెన్ (అట్లవునుగాక) కీర్త 72:19

పై వచనం క్రీస్తుకు పూర్వం సుమారు 800 సంవత్సరాల క్రిందటిదైననూ మన ప్రభువైన యేసుక్రీస్తు విషయంలో సంపూర్ణముగా నెరవేరిందని బైబిలు చదువు మనందరకును తెలియని విషయం కాదు. యేసుక్రీస్తు అను నామము నేడు ప్రపంచమంతటా స్తుతింపబడుతుంది. దేశ భేదాలు లేవు. భాషా భేదాలు లేవు, ప్రాంతీయ తత్వాలు లేవు. ప్రపంచంలో ఆయనను స్తుతించువారు (క్రైస్తవులు) అధిక శాతం కలరు. క్రీస్తును వివరముగా, సంపూర్ణముగా బైబిలును ఆధారము చేసుకొని తెలుసుకొనుటకు ప్రపంచంలో గల అన్ని దేశాలందున్న క్రైస్తవులు ఏకీభవిస్తారు. క్రీస్తును గూర్చి వారికి తెలిసింది వీరికి, వీరికి తెలిసింది వారికి ప్రకటించుకొంటూ ఒకరికి ఒకరు క్షేమాభివృద్ధి క్రీస్తునందు కలిగించుకొనుట జగమెరిగిన నిజం. ఆవిధంగా అన్నిదేశాల క్రైస్తవులు క్రీస్తు కొరకు ఏకమై సువార్తలు ప్రకటించుచు లోకమంతా పయనిస్తున్నారు. ఆయన ప్రేమతత్వమును బట్టి క్రైస్తవులు లోకమును ప్రేమిస్తూ ఆయనను ప్రకటిస్తున్నారు. అలా ప్రకటింపమని ఆయనే ఆజ్ఞ ఇచ్చారు కాబట్టి. ఆయన ఆజ్ఞను నెరవేరుస్తూ క్రైస్తవులందరూ సువార్త ప్రకటిస్తున్నారు. ఆయన నామాన్ని బట్టి తండ్రియైన దేవునిని వేడుకొంటున్నారు. ఆయన నామాన్ని బట్టియే అనేకుల కొరకును దేవునిని వేడుకొంటున్నారు. ఆవిధంగా




దేవుని జ్ఞానగ్రంథమని క్రైస్తవులు నమ్మే బైబిలునందు గల ప్రవచనాన్ని పరిపూర్ణం చేస్తున్నారు.

అతనిని బట్టి మనుష్యులు తమ్మును తాము దీవించుకొందురు. కీర్తన 72:17.

ప్రభువు నామమును ఘనపరుచు క్రైస్తవులందరు ఆశీర్వదించబడుదురు వారిని బట్టి అనేకులు ప్రభువుని తెలుసుకొంటూ తమ జీవితాలను ప్రభువు కొరకు మార్చుకొంటున్నారు. అలా జీవన విధానము మార్చుకొన్న క్రైస్తవులు క్రీస్తుకు సాక్షులుగా లోకంలో ఉన్నారు. మనమును వారి యందున్న వారమై క్రీస్తునందున్నాము. మన బ్రతుకుకాలం క్రీస్తుకు సాక్ష్యమిస్తుందని మను గుర్తెరిగి భయభక్తులతో జీవించాలి. అనేకులకు క్రీస్తును ప్రేమను పంచి, ఆయన మార్గంలోకి నడిపించాలి. క్రైస్తవ లక్ష్యం అదే కావాలి. క్రీస్తు కొరకు ఆత్మలను సంపాదించని వారు క్రైస్తవులు కానేరరు. మన బతుకుకాలంలో ఎన్ని ఆత్మలను తన కొరకు సిద్ధపరచారని ప్రభువు ప్రశ్నిస్తే జవాబు మనదగ్గరుండాలి. ఎన్ని ఆస్తులు కూర్చావని ప్రభువు అడుగరు. ఎన్ని ఆత్మలు సంపాదించారని అడుగుతారు జాగ్రత్త సుమా! ఆత్మలు కాచి లెక్క అప్పగించవలసిన వారే క్రైస్తవులు. మనకోసం దేవుడు వేసుకొన్న లెక్క మన లెక్క సరిపోవాలి. ఏమాత్రం తక్కువగా లెక్క కనబడితే మనకు ఆయనిచ్చు పరలోకం దక్కదు. పరలోకం సంగతి తరువాత చూద్దాం. ముందు మన జీవితం హాయిగా ఉంటే చాలు ఈ లోకంలో అనుకొంటే అది క్రీస్తుకు వ్యతిరేకం. ఆయన సువార్త చేయుట వలన మనము ఈలోకంలో ఆశీర్వాదాలు పొందుచున్నాము. ఇది ఆయన సువార్త ప్రకటింపబడుటకు మనపై ప్రేమతో ఇచ్చు కృప మాత్రమే. మన బ్రతుకు కాలమంతా ఆ కృపను నిలబెట్టుకొనుచు, మన తరువాత తరము వారును నిలబెట్టుకొనునట్లు వారిని క్రీస్తుకొరకు తీర్చిదిద్దాలి. అలాంటి క్రైస్తవ జీవితం కలవారి వలన ఆయన ప్రకటింపబడుటచే మాత్రమే ఆయన లోకానికి ఆశ్చర్యకరుడుగా కనబడతారు. ఆయనను ఆశ్చర్యకరునిగా నిరూపించు అనేక సంఘటనలు బైబిలునందు కలవు. అవి మననోట వెంట చెప్పబడి లోకులు నమ్మాలంటే ముందు మన జీవితం వారికి కొంతమట్టుకైనా ఆశ్చర్యం కలిగించేదిగా ఉండాలి. మన జీవితాలెలా ఉన్నాయో ఆలోచించుకొని తీర్చిదిద్దుకుందాము. యేసుక్రీస్తును మనం ప్రకటింపకపోయినను ఆయన లోకానికి ఆశ్చర్యకరుడే. ఆయన శకపురుషుడు. మానవజీవితదినాలను క్రీస్తుశకము, క్రీస్తుకు పూర్వమని వ్రాయబడునట్లు ఆశ్చర్యకరంగా ప్రపంచాన్ని తన శకంలో నడిపిస్తున్న ఆయన ఆశ్చర్యకరుడు సుమా! మన బ్రతుకు కాలం చెప్పాలన్నా, జన్మ, మరణ దినాలను చెప్పాలన్నా క్రీస్తుశకము 1985అనో, 2006లో అనో చెప్పాలి. ప్రపంచానికి వేరొక మార్గము లేదు. మానవ చరిత్రను ఇంతగా ప్రభావితం చేసిన, చేస్తున్న ఆయ ఆశ్చర్యకరుడు కాదంటారా? ఆలోచించండి.

ఆశ్చర్యక్రియలు జరిగించు దేవుడవు నీవే, జనములలో నీ ప్రభావమును నీవు ప్రత్యక్షపరచుకొనియున్నావు. కీర్తన 77:14

నేటికి సుమారు 2750 సం॥ క్రితం అనగా క్రీస్తుకు పూర్వము సుమారు 750 సం॥ క్రితం దేవుని మాటగా బైబిలునందు గల వచనం మీరు పైన చదివారు. పై దేవుని మాట నేటి దినాలలో మన జీవితాలలో ఎలా ఖచ్చితంగా నెరవేరిందో మనకు తెలుసు. క్రీస్తు శకము ద్వారా ఆయన తన ప్రభావమును లోకానికి చాటారు. ప్రత్యక్షంగా మన కన్నులకు కనబడుతుంది. అటువంటి ఆధిక్యతను పొందుటకు ఆయన ఎటువంటి యుద్ధాలు, వ్యాపారాలు, మోసాలు చేయలేదు. కేవలం తండ్రియైన దేవున్ని ప్రేమించారు. దేవుని చిత్తాన్ని లోకాన జరిగించారు. దేవుని తత్వము తన బ్రతుకు కాలములో శరీరధారిగా ఉంటూ నిరూపించారు. లోకానికి దేవుని ఔన్నత్యాన్ని చూపించి, చాటించారని బైబిలు చదువువారికి తెలిసిన సంగతే.

సూర్యుడు నిలుచునంతకాలము చంద్రుడు నిలుచునంతకాలము తరములన్నిటను జనులు నీయందు భయభక్తులు కలిగియుందురు. కీర్తన 72:5.

పరమ తండ్రియైన దేవాధిదేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తును అనుసరించు వారిపై గల అపార ప్రేమను వ్యక్తపరచిన పై వాక్యాన్ని మీరు చదివి గ్రహించారని ఆశిస్తున్నాము. ఆయన రాజ్యాన్ని గూర్చిన మరొక వచనం మనందరి ఆధ్యాత్మిక మేలుకోసం...

సముద్రము నుండి సముద్రము వరకు నది మొదలుకొని భూదిగంతముల వరకు అతడు రాజ్యము చేయును. కీర్తన 72:8.

ప్రభువైన యేసుక్రీస్తు రాజుగా స్థాపించబడిన రాజ్యములో క్రైస్తవులందరూ పాలివారే. అందరమును ఆయన ప్రజలమై యున్నాము. ఆయనే మనందరకును రాజు. ఆయన రాజ్యము ప్రచవన సారము. ఆ రాజ్యములో నాటి నుండి నేటి వరకును, ఏనాటి వరకైనా ఉన్న క్రైస్తవులందరూ ధన్యులే సుమా! ప్రవచన నెరవేర్పుసారమైన రాజ్యవారసులము మనము. దానియేలు గ్రంథమందు చెప్పబడిన ప్రవచనం మనకోసం...

పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యమును స్థాపించెను. దానికెన్నటికిని నాశనము కలుగదు. ఆ రాజ్యము దాని పొందిన వారికి గాక (క్రైస్తవులకు) మరెవరికిని చెందదు. అది ముందు చెప్పిన రాజ్యములన్నిటిని పగులగొట్టి నిర్మూలము చేయును గాని అది యుగముల పర్యంతము నిలుచును. (దాని 2:44).

బైబిలునందు గల పై దేవుని వాగ్దానమును యేసుక్రీస్తు బ్రతుకు కాలంలో నా రాజ్యము ఈ లోక సంబంధమైనది కాదని, పరలోక సంబంధమైనదని చెప్పి, మరణాన్ని జయించి క్రీస్తు (అభిషిక్తుని)గా లేచి స్థాపించినపుడు నెరవేరింది. ఆ పరలోక రాజ్య వారసులే క్రైస్తవులని బైబిలు నందు చదివి గ్రహించు మనందరకును తెలిసిన విషయమే. ఆ రాజ్య వారసులుగా జీవిస్తూ మనపై రాజుగా ఉన్న ప్రభువైన యేసుక్రీస్తును గూర్చి బైబిలునందు వ్రాయబడియున్న ఆయన చేసిన ఆశ్చర్యకార్యములను ప్రజలందరికిని వివరింపబద్ధులము. ఆవిధంగా క్రైస్తవ జీవితము ప్రేమతో కూడినదైతే ఈ క్రింది వచనాన్ని మన బ్రతుకు కాలంలోనే నెరవేర్చువారమై దేవుని కృపను పొందుతాము. కృపకు పాత్రులగుటకు ప్రయత్నిద్దాం!

ప్రభువా నీవు మహాత్మ్యము గలవాడవు. ఆశ్చర్యకార్యములు చేయువాడవు. నీవే అద్వితీయ దేవుడవు. "నీవు సృజించిన అన్యజనులం దరును" వచ్చి నీ సన్నిధిని నమస్కారము చేయుదురు. (కీర్తన 86:9,10).

పై వచనాన్ని భయభక్తులతో మన బ్రతుకు కాలంలో నెరవేర్చాలని ఆశిద్దాము – ఆమెన్ (అట్లవుగాక).

దశమ వార్షికోత్సవ మహాసభలు ఘనంగా జరిగినందుకు

ఓఫీర్ మినిస్ట్రీస్ ఉత్తరాంధ్ర శాఖ వారి

అందరూ ఆహ్వానితులే

కృతజ్ఞతా మహోత్సవము

స్థలం : ట్రినిటీ లూథరన్ చర్చి, జగదాంబ జంక్షన్, విశాఖ.

తేదీ : 28-11-2006 మంగళవారం సాయంత్రం 4 గంటల నుండి

ఓఫీర్ పబ్లికేషన్స్ సాహిత్యం

అపో. అద్దంకి రంజిత్ ఓఫీర్ గారిచే రచింపబడిన

ఆధ్యాత్మిక గ్రంథాలు :
- యుగాంతం
- పరిశుద్ధ దేవుని గూర్చిన జ్ఞానము
- దేవుని విశ్వ ప్రణాళిక
- సింహనాదం
- మహిమ ప్రపంచం
- యాకోబు దేవుడు
- దేవుని గ్రంథాలు
- ప్రభురాత్రి భోజన రహస్యం
- పోరాడండి
- యాత్రికుడి పద ధ్వనులు
- సత్యవర్తన

సంప్రదించండి :
పాస్టర్ వేల్పుల సత్యనారాయణ
ఎస్.ఎఫ్.ఎ 223, ఆటోనగర్,
విశాఖపట్నం-530 012.
సెల్ : 99488 10378

ఆడియో క్యాసెట్లు :
- యాత్రికుడి పద ధ్వనులు (వాల్యూం 1-5)
- సత్యవర్తన (ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు/ఉజ్జీవ కీర్తనలు పాతపాటలు)
- పరిశుద్ధాత్మ దేవునిచే ఓఫీర్‌గారు పలికిన సత్యసందేశాలు

క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి :1 సంచిక : 6 నవంబర్ 1-15, 2006

## ఆ రోజులు ఎప్పుడొస్తాయో...?

ప్రభువునందు ప్రసిద్ధులు జరిపే కార్యక్రమాలు, బహిరంగ సభలు విశ్వాసులకు ఎంతో ఆదరణ కలిగిస్తాయనుటలో ఎటువంటి సందేహమక్కరలేదు. అయితే ఆ సభలు జరుగు తేదీలు ఒక్కొక్కసారి ఒకే సమయాన ఉండుట వలన విశ్వాసులు ఎక్కడకు వెళ్ళాలో తెలియని పరిస్థితులేర్పడుతుంటాయి. ఎవరికి ఎచ్చట నచ్చితే అక్కడకు వెళ్తారు అనుకుంటే అది పొరబాటే అవుతుంది. ఒకచోట నచ్చుట ఇంకొక చోట నచ్చకపోవుట అనరాదు. ఎందుకనగా రెండు చోట్ల కృప పొందిన వారే "యేసుక్రీస్తు"ను ప్రకటిస్తారు. క్రీస్తును ప్రకటించుట నచ్చకపోవడం అనలేము కదా! విశ్వాసులు అన్నిచోట్లకు క్రీస్తు సువార్త వినుటకు వస్తారు. ఒక ప్రాంతంలో ఒకేసారి రెండుమూడు కూటములు జరుగుట వలన అనేకసార్లు నిజ విశ్వాసులు గలిబిలికి లోనవుదురు. కొందరు విశ్వాసులైతే వారికి పెద్దలైన వారు పెట్టే మీటింగులకు మాత్రమే వెళ్ళే అలవాటు కలిగి యుందురు. నిజక్రైస్తవులు దేవుని వాక్యం అందరి నోటా వినుటకు ఇష్టపడి వాటిలో లేఖనానుసారముగా ఉన్నవి తీసుకొని బలపడేవారుగా ఉంటారు. అందును బట్టి ఇకపైనైనా ఒక ప్రాంతంలో జరుపబోవు బహిరంగ సభలను గూర్చి క్రీస్తునందు ప్రసిద్ధులైన పెద్దలు ఒకరినొకరు తెలియజేసుకొంటూ తేదీలను సర్దుబాటు చేసుకొంటే విశ్వాసులకు సంపూర్ణ జీవాహారము అందించువారిగా కొనియాడబడుదురు. విశ్వాసులు ప్రతిదినం క్రీస్తు సువార్తను వినుటకు ఆస్కారమేర్పడుతుంది. సంఘాలలో ఆవిధంగానైనా ఐక్యత మరెక్కువగా వర్ధిల్లుతుందని భావించవచ్చు. ప్రసిద్ధులైన వారు ఇకపైనైనా సభాకార్యక్రమాలు ఏర్పరచినప్పుడు ఆ విధంగా ఒకరినొకరు సంప్రదించుకొని సభలు ఘనంగా నిర్వహించి క్రీస్తునందు మహిమగాను, విశ్వాసులకు మాదిరిగాను ఉండాలనే మా ఆలోచనను అర్థం చేసుకోవాలని, చేసుకుంటారని ఆ రోజులెప్పుడే రావాలని ఆకాంక్షిస్తూ....

<u>విశ్వాసులు ఆలోచించాలి :</u>

విశ్వాసులు మనుష్యులకుకాదు, క్రీస్తుకు. మనం తెలుసుకోవలసింది, తెలుసుకొని అనుసరించ వలసింది ప్రభువైన యేసుక్రీస్తుని (బైబిల్‌ని). మనుష్యులు రేపు ఉంటారో ఉండరో తెలియదు. యేసుక్రీస్తు ఎల్లప్పుడును ఉండువారు కాబట్టి మన బ్రతుకు కాలం ఆయనకే అంకితం చేద్దాము. క్రీస్తునందు అందరూ సమానమే అని గౌరవించి, వారు చెప్పినవి ఆలకించి, లేఖనానుసారంగా ఉన్నవో లేవో పరీక్షించువారముగా ఉందాము. మేలైనవి చేపట్టు విశ్వాసులందరూ ప్రభువుచే ఆశీర్వదించబడుదురు. ఆ రోజులెప్పుడే రావాలని ఆకాంక్షిస్తూ....

**మన ప్రభువైన యేసుక్రీస్తును, మనలను ప్రేమించి, కృపచేత నిత్యమైన ఆదరణయు శుభ నిరీక్షణయు అనుగ్రహించిన మన తండ్రియైన దేవుడును, మీ హృదయములను ఆదరించి, ప్రతి సత్కార్యమందును ప్రతి సద్వాక్యమందును మిమ్మును స్థిరపరచును గాక (2 థెస్స 2:16, 17)**

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)

రాజు వై.కె.

**క్రైస్తవనాడులో ప్రచురించు బైబిలుకు సంబంధించిన ప్రతి వివరణ అనంతమైన దేవుని జ్ఞానంలో కొంతమాత్రమే. మరెక్కువ తెలుసుకొనుటకు మీ సందేహాలను వ్రాయండి. మీ, మా క్రైస్తవనాడులో వివరణాత్మకంగా ప్రచురించుటకు అవకాశం ఇచ్చినవారిలో మీరు ఒకరై ఉండాలనే మా ఆకాంక్ష.**

మీ అడ్వర్టైజ్‌మెంట్లు మొదలగువాటి విషయమై ఎడిటర్‌ను సంప్రదించగలరు.

**ఎడిటర్ : వై.కె. రాజు, సెల్ : 98491-34647**

# దేవుని జ్ఞానం-మానవ విజ్ఞానం

**"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.**

1. ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్తలు ఈ విశ్వం అంతా నాశనమగుటకు త్వరపడుతుందని ప్రకటించుట మనకు తెలిసిందే. సమస్త విశ్వం ఆకస్మాత్తుగా సంభవించే మహా ప్రేలుళ్ళతో నాశనమగుట తథ్యమని, విశ్వంలో ఉండే రేడియేషన్ అంతా నాశనం వైపు వెళ్తుందని అబెల్, అల్లనార్ అనే యూరప్ శాస్త్రవేత్తలు తెలియజేశారు. ఈ విషయమై మనకు బైబిలునందున్న వచనం సుమారు క్రీ॥శ॥ 60170 దశకాల మధ్య పేతురు వ్రాసిన రెండవ పత్రికలో ఉంది. అదేమిటో చూసి గ్రహించుకొందాము.

**ఆ దినమున ఆకాశములు మహాధ్వనితో గతించిపోవును, భూతములు మిక్కుట మైన వేండ్రముతో లయమైపోవును, భూమియు దానిమీదనున్న కృత్యములును కాలిపోవును. 2 పేతు 3:10**

ప్రభువు వచ్చు దినమున విశ్వమంతయు నాశనమవునని మనకు తెలుసు. అది నేడే అయితే మన జీవితం ఆయనచే ఎత్తబడేదిగా ఉందా? లేదా అని పరీక్షించుకొన బద్ధులమై ఉన్నాము.

2. క్రీ॥శ॥ 16, 17 శతాబ్దాల వరకు మానవులకు నక్షత్రాలు తిరుగుచున్నవనే నిజం తెలియదు. భూమి తిరుగుతుంది, నక్షత్రాలు, సూర్యుడు స్థిరులని నమ్మారు.

ఇటలీకి చెందిన హెలీ అనే శాస్త్రవేత్త ఒక నక్షత్రగమనాన్ని లోకానికి చాటారు. ఆ నక్షత్రం ప్రతి 76 సం॥ల కొకసారి భూమికి దగ్గరగా వచ్చి వెళ్తుందని ప్రకటించి, నిరూపించారు. దానికి ప్రతిఫలంగా శాస్త్రవేత్తలు ఆ నక్షత్రానికి హెలీ అని ఆయన పేరు పెట్టి తమ కృతజ్ఞతను కనబర్చుకున్నారు. అప్పటి నుండి మనకు నక్షత్రాల కదలికలపై అవగాహన ఏర్పడి నక్షత్రాలు కదులుచున్నాయి అని నమ్ముటకు ఆస్కారమేర్పడింది. ఈ విషయంలో బైబిలు ఏం చెబుతుందో చూద్దాము.

యోబు భక్తునితో సుమారు క్రీ॥పూ॥ 1800 సం॥ దేవుడు మాట్లాడిన మాటలలో గల సత్యాలను గ్రహించుకొందాము.

**వాటి వాటి కాలములలో నక్షత్ర రాసులను వచ్చునట్లు చేయగలవా? సప్తర్షి నక్షత్రములను వాటి ఉప నక్షత్రములను నీవు నడిపించగలవా? యోబు 38:32.**

పై వచనంలో నక్షత్రాలకు ఒక కాలం ఉందని ఆయా కాలాలలో ఆయా నక్షత్రాలు వస్తాయని మనకు స్పష్టంగా తెలుస్తుంది. అనేక నక్షత్ర సముదాయాలను కూడా దేవుడు నడిపిస్తున్నట్లు ఆయనే తెలియజేయగా వ్రాయబడిన వచనాన్ని బట్టి మన గ్రహించుకొంటున్నాము. ఎటువంటి గ్రహాంతర రోదసీ నౌకలు, టెలిస్కోపులు లేని రోజుల్లో వ్రాయబడిన దేవుని మాటలలో గల సత్యాలను ఏమని వర్ణింపగలము. ఎంతగా ఆయనను, ఆయన కుమారుడైన యేసుక్రీస్తును ప్రకటించినను మన రుణము తీర్తుందంటారా? ఆలోచించండి. మానవులు బ్రతుకునంత కాలం ఆయనకు రుణస్తులే సుమా!

3. గాలికి అన్నివైపులా వ్యాపించే గుణం ఉందని క్రీ॥శ॥ 1905లో థామస్ గ్రాహం అనే శాస్త్రవేత్త లోకానికి తెలియజేశారు.

**గాలి దక్షిణమునకు పోయి ఉత్తరము నకు తిరుగును. ఇట్లు మరల మరల తిరుగుచు తన సంచార మార్గమున తిరిగి వచ్చును. (ప్రసంగి 1:6)**

**- సేకరణ, వివరణ రాజు వై.కె.**

## జాన్‌పీటర్ గార్కి జన్మదిన శుభాకాంక్షలు



దైవజనులలో దైవజనుడైన బిషప్ రెవ.డా॥ జాన్‌పీటర్
క్రీస్తుకొరకు నవంబర్ 14న జన్మించిన జాన్‌పీటర్
కష్టాలలోనున్న క్రీస్తు సేవకుల, సంఘముల కొరకు
సేవచేసి, సేదదీర్చి, ఆర్థిక, ఆత్మీయ, సహాయము అందించుచున్న
జనులలో జనకుడు మన జాన్‌పీటర్ అయ్యగారు
పాడైపోయిన సంఘాలను బాగుచేసి
ఎటువంటి స్వార్థము లేని సేవకుడిగా
నిశ్చయ స్థితిలో వున్న నిరుపేదల కన్నీటిని
కనికరముతో తుడిచిన మన జాన్‌పీటర్ అయ్యగారు
యూనిటీ కొరకై యుపిఎఫ్‌ని ఏర్పాటుచేసి
భారతదేశమంతా దైవకార్యాలు చేసి మన్ననలు
పొందిన మన జాన్‌పీటర్ గారు
ఇంకా క్రీస్తులో అనేక జన్మదిన వేడుకలు
జరుపుకొని, క్రీస్తు మనస్సు కలిగి
దైవదీవెనలు పొందుకోవాలని, క్రీస్తుసేవలో
పయనించి, పరవశించి ఫలించాలని
కోరుకుంటూ... ప్రార్థిస్తూ..

ప్రభుసేవలో మీ సోదరుడు

**కొలగాని శ్రీనివాసరావు**

కార్యదర్శి

అనకాపల్లి యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్, కార్యవర్గము

క్రైస్తవ ఆధ్యాత్మిక గీతముల క్యాసెట్స్ మరియు సి.డి.లను తయారు చేయవలెనని కోరుచున్నారా?
అయితే ఎం. ఎం. కీరవాణి, జేసుదాసు, హరిహరన్, శశిప్రీతమ్ మొదలగు వారి స్వరముల
అనుకరణలతో పాడగల సంగీత క్రైస్తవ యువకులు కలరు.
సంప్రదించండి : 9347262030

## పర్వతములు తొలగిననూ, మెట్టలు తత్తరిల్లిననూ నా కృప నిన్నువిడిచిపోదు - యెషయా



# FESTIVAL OF HOPE

**19, 20, 21 JANUARY 2007 AT 6 P.M. GURAJADA KALAKSHETRAM**



**REV. WILL GRAHAM**
U.S.A
(REV. BILLY GRAHAM'S GRANDSON) GOD HAS RAISED HIM IN THE PRESENT GENERATION TO PREACH THE LIFE-TRANSFORMING AND POWERFUL WORD OF GOD)



**REV. FINNY MATHEWS**
AN INTERNATIONAL SPEAKER BEING USED MIGHTILY BY GOD TO PREACH THE MESSAGE OF HOPE AND DELIVERANCE

EVENTS AT VUDA CHILDREN THEATER
**LEADERSHIP SEMINOR :** 20-1-2007 FROM 10 A.M. TO 1 P.M
**UNITED SUNDAY WORSHIP :** 21-1-2007 FROM 11 A.M. TO 1 P.M
SOUL INSPIRING MELODIOUS MUSIC & WORSHIP BY JESUS HEALS WORSHIP TEAM

LOCAL CONTACT ADDRESS :

CHAIRMAN
**ROLLAND WILLIAMS**
PH.0891 2712500
CELL : 98481 85111

**DR. LUKE**
P.O.BOX 400,
WALTAIR R.S (PO)
VISAKHAPATNAM-530 004.
PH : 0891 2558650 CELL : 94401 56155

**HOSTED BY : ALPHA INTERNATIONAL MINISTERIES**

# జరగబోవు కార్యక్రమాలు

### వన్డేయూత్ రిట్రీట్

2006 నవంబర్ 24,25,26
సాయంత్రం 6.00 గం॥లకు
జీసస్ ప్రేయర్ ఫెలోషిప్, డోర్ నెం.53-33-8, కెఆర్ఎం కాలనీ, విశాఖపట్నం - 530013
**రెవ. డోయల్ ఎ. జాక్సన్ (అమెరికా)**

### యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించు

క్రీస్తు రక్షణ సువార్త కూటములు
తేదీలు : 2006 డిసెంబర్ 5,6,7
ప్రతి రోజు సాయంత్రం 6 గంటలకు
అనకాపల్లి ఎన్.టి.ఆర్. గ్రౌండ్స్
ముఖ్య ప్రసంగీకులు
**డా. రెవ. కె. జాన్ పీటర్**
(యు.పి.ఎఫ్ ఫౌండర్, ప్రెసిడెంట్)
సెల్ : 9848717081

### యేసుక్రీస్తు రెండవ రాకడ పండుగలు

తేదీలు : 2006 నవంబర్ 28,29,30
ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1గం॥ల వరకు; సాయంత్రం 6 నుండి 9వరకు
స్థలం :ఆరిలోవ బాలాజీనగర్ బస్టాపు ఎదురుగా గల మల్లీపర్పస్ కమ్యూనిటీ హాలు కళ్యాణమండపం, విశాఖ-40
**రెవ. జె.శామ్యూల్‌కిరణ్ అయ్యగారు**
**రెవ.పి.జాన్‌దేవదాస్ గారు**

### సేవకుల ప్రార్థన సహవాసకూడిక

నవంబర్ 28 ఉదయం 10 గ॥లకు
చీపురుపల్లి, గరివిడి సేవకులసహవాసంతో పాస్టర్ ఎ.జాన్‌బాబు చర్చినందు జరుగును. సెల్ : 99496 39914

### ఫైనాన్షియల్ ప్రాస్పెరిటీ కాన్ఫరెన్స్ ఫర్ పాస్టర్స్ అండ్ మినిస్ట్రీస్

2006 నవంబర్ 30, డిసెంబర్ 1,2 తేదీలలో... ఉదయం 8-30 నుంచి 9 గంటల వరకు మరియు సాయంత్రం 6 నుంచి 9 గంటల వరకు
సుబ్బలక్ష్మి కళ్యాణమండపం, విశాఖపట్నం
స్పీకర్స్ : **రెవ. డేవిడ్ రామోస్, మార్గి బిషప్, మార్కస్ బిషప్** (9885514469), **గ్రేస్ జూలియట్, బెంజిమన్ సి. కొమానపల్లి** (హోస్ట్ స్పీకర్)

### యూత్ రిట్రీట్

2006 నవంబర్ 25, ఉ॥9.30 నుండి సాయంత్రం 4.00 గం॥ల వరకు
ఇమ్మానుయేల్ లూథరన్ చర్చ్, వెంకోజీపాలెం పెట్రోల్‌బంక్ దగ్గర, ఎంవిపి కాలనీ, విశాఖ-17
**టీమ్ బైబిల్ కాంపిటీషన్**
**హార్ట్ టచ్చ్ వర్‌షిప్**

### యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించు...

**క్రీస్తు రక్షణ సువార్త కూటములు**
**తేదీలు :** 2006 డిసెంబర్ 26, 27, 28
26-12-2006 మంగళవారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభ సభ
27-12-2006 బుధవారం ఉదయం 10 గం. & సాయంత్రం 6 గం.కు
28-12-2006 గురువారం ఉదయం 10 గం॥ నుంచి మ. 1 గంట వరకు
**స్థలం :** యేసు అందరికీ ఉపకారి ప్రార్థనా మందిరం, అంబేద్కర్ ఎస్టేట్ కంచరపాలెం, విశాఖపట్నం
ముఖ్య ప్రసంగీకులు **డా. రెవ. కె. జాన్ పీటర్**
(యు.పి.ఎఫ్ ఫౌండర్, ప్రెసిడెంట్)

### మూడు రోజులు ఫాస్టింగ్ ప్రేయర్ మీటింగ్స్

తేదీలు : 2006 డిసెంబర్ 8,9,10
ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు; స్థలం : ప్రెస్‌క్లబ్ ఈనాడు రైతుబజార్ ఎదురుగా, ఇండస్ ఇండ్ బ్యాంక్ పైన, సీతమ్మధార, విశాఖపట్నం
**న్యాయపతి. జోసెఫ్ రాజ్ శర్మ, షారోన్ చౌదరి**
సెల్ : 9885098358, 9849053748

### కడప అద్భుత సువార్త పండుగలు

2006 నవంబర్ 16, 17,18,19 తేదీలలో...ప్రతిరోజు సాయంత్రం 6-30 గంటలకు
సి.ఎస్.ఐ గ్రౌండ్స్, కడప.
సందేశకులు : **జె. జడ్సన్ అబ్రహాం** (వరంగల్)
**డాక్టర్ ప్రీతా జడ్సన్** పి. హెచ్.డి (వరంగల్)
**వివరాలకు కన్వీనర్ : బ్ర పి. మనోజ్‌బాబు**
(సెక్రటరీ, సి.ఎస్.ఐ సెంట్రల్ చర్చి)
సెల్ : 9849846877, 08562 243900
**బ్ర. జాన్ జవహర్** సెల్ : 9346664117
**బ్ర. బాబు** సెల్ : 9949537239

# జరిగిన కార్యక్రమాలు

### విశ్వవాణి నిర్వహించు... ఆశీర్వాద సువార్త సభలు

2006 నవంబర్ 9, 10, 11
సాయంత్రం 6-30 గంటలకు
గురజాడ కళాక్షేత్రం, సిరిపురం జంక్షన్, విశాఖపట్నంలో ఘనంగా జరిగాయి. ఈ సభలకు వాక్యోపదేశకులు :
**ఆచార్య ఆర్.ఆర్.కె. మూర్తి**
**రెవ. భవిరిశెట్టి ప్రేమ్ కుమార్**
**బ్ర. ఎం. అగస్టీన్**

### ఆంధ్రా బాప్టిస్ట్ చర్చి - చీపురుపల్లి ఆధ్వర్యంలో కృతజ్ఞతార్పణ పండుగ

2006 నవంబర్ 5, ఆదివారం ఉ॥8.30 నుండి సండేస్కూల్‌పిల్లలు, యవ్వనస్తులు మరియు స్త్రీలతో ఫలహార విక్రయాలు చేయబడినవి. కార్యక్రమం తరువాత సంఘం యావన్మందికి 'ప్రేమవిందు' నిర్వహించబడింది.

### క్రీస్తు సువార్త మహోత్సవాలు

2006 నవంబర్ 13, 14, 15
సాయంత్రం 5-30 గంటలకు
తోట గరువు హై స్కూల్ గ్రౌండ్స్‌లో ఆరిలోవ, విశాఖపట్నంలో వైభవంగా జరిగాయి. ఈ మహోత్సవాలకు ప్రసంగీకులు :
**రెవ. బవిరిశెట్టి ప్రేమ్ కుమార్**

### ఐక్య క్రిస్టియన్ అసోసియేషన్ నిర్వహించు 4వ మహాసభలు

2006 నవంబర్ 13, 14, 15 ఉదయం 9 నుంచి 12 గంటలకు మరియు సాయంత్రం 5 నుండి 9 గంటల వరకు బాప్టిస్టు చర్చి ఆవరణలో గవర్నమెంటు హాస్పిటల్ ప్రక్కన, పాలకొండలో జరిగాయి. వీటికి వాక్యోపదేశకులు :
**ఆచార్య ఆర్.ఆర్.కె మూర్తి**

### ది గాడ్ హెవన్లీ గోస్పల్ మినిస్ట్రీస్

2006 నవంబర్ 8,9,10 సాయంత్రం 6.30 గం॥లకు కొత్త గవిడివీధి, చీపురుపల్లి, విజయనగరం జిల్లాలో జరిగాయి.
**రెవ.రోకీగుడ్‌విన్ (అమెరికా)**
**రెవ. లారీ మార్ష్యుమ్ (అమెరికా)**

### జీసస్ లవ్స్ స్వస్థత పండుగలు

2006 నవంబర్14,15,16,17
సాయంత్రం 6 గంటలకు
ఎం.ఎస్.ఆర్. స్కూల్ గ్రౌండ్స్ కంఠేశ్వర్ నిజామాబాద్‌లో జరుగుతున్నాయి.
వాక్యోపదేశకులు: **రెవ. పి. షద్రక్**
కన్వీనర్ : ఎస్. ఆనంద్ కుమార్

---

ఆర్మీ ఆఫ్ ది లార్డ్ మినిస్ట్రీస్ - హోలీ చర్చ్ 13వ వార్షికోత్సవ సందర్భముగా నిర్వహించు

# పరిశుద్ధ పండుగలు

గవర్నమెంట్ డైరీ ఫారమ్ గ్రౌండ్, పెద్దగదిలి జంక్షన్, ఆరిలోవ రోడ్, విశాఖ

**10, 11, 12 డిసెంబరు 2006 ఉదయం 10 గంటలకు, సాయంత్రం 5 గంటలకు**

సువార్త గానం
పాస్టర్ ఆర్. జీవన్ బాబు (వరంగల్)
సిస్టర్ సునీత
షాలేమ్ రాజు (వైజాగ్)
మరియు హోలీ చర్చ్ క్వయిర్
సంగీతం : నిస్సి & టీమ్

దైవ వర్తమానికులు
**రెవ. రాజశేఖర్**
మదనపల్లి, చిత్తూరు జిల్లా

**అందరూ ఆహ్వానితులే**

ప్రేమతో ఆహ్వానించువారు
**పాస్టర్ గుంటి అరుణ్‌పాల్**
(క్రీస్తు సైనికుడు)
సంఘ పెద్దలు మరియు సంఘ సభ్యులు
హోలీ చర్చ్, పెదగదిలి, విశాఖపట్నం-40
ఫోన్ : 0891 3296253
9347218904, 9949682716, 9393350639

---

రండి! వినండి... ప్రార్థించండి!! స్వస్థత పొందండి!!!

నిన్ను స్వస్థత పరుచు యెహోవాను నేనే

న్యూ బర్త్ గాస్పెల్ మినిస్ట్రీస్ వారు నిర్వహించు

# స్వస్థత మహాసభలు

టెక్కలి, ఆది ఆంధ్రా వీధి, మన్నా చర్చి వెనుక

**2006 నవంబరు 30, డిసెంబరు 1 తేదీలలో ప్రతి రోజు సాయంత్రం 6 గంటలకు (వీడియో సాంగ్స్ వినిపించబడును)**

ప్రేమతో ఆహ్వానించువారు
దైవజనులు
బ్రదర్ పి.డి. రాజీవ్ బి.ఎ., బి.డి.,

ప్రసంగీకులు
**రెవ. డా. ఎ.ఎస్.జె.డి.వి. ప్రసన్న కుమార్**
వైజాగ్

కన్వీనర్
**బ్రదర్ పి.డి. వినోద్** ఎం.ఎ.,
సెల్ : 9393372478, 9347262030
ఆది ఆంధ్రా వీధి, టెక్కలి, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్.

## శాశ్వతమైన ప్రేమతో నేను నిన్ను ప్రేమించుచున్నాను కనుక విడువక నీయెడల కృపచూపుచున్నాను - యిర్మియా



# చాకిరేవు

- ఎడిటర్



## డబ్బు సంచి యూదా యొద్ద ఉండెను

(యోహాను 13:29).

ప్రియులారా!

సంఘాలలో క్రీస్తుకాలం నుండి ఇప్పటి వరకు డబ్బు సంచులకు అధికారిగా ఒకరు ఉండుట సాధారణ విషయమే. క్రీస్తుతో ఉంటూ, సేవలో భాగస్తుడైన యూదా ఆ సేవను, దాని ఫలితాన్ని అర్థం చేసుకోకుండా తన జీవితాన్ని క్రీస్తుకు వ్యతిరేకంగా అర్థంతరంగా ముగించుకున్నాడు. కారణం ఏమై ఉంటుంది అని లేఖనాలు చూస్తే దానికి ప్రధాన కారణం యూదా సేవలో డబ్బు సంచిని కోరుకోవడమే అని సులువుగా గ్రహించగలం. యూదా వలె నేటి సంఘాలలో కొందరు డబ్బు రాబడి, పోబడి ఎంతో గొప్ప విషయంగా భావిస్తూ అదే తమకు క్రీస్తు ఇచ్చిన ఆధిక్యత అని తలచువారు కలరు. అటువంటి వారెవరైనా డబ్బు సంచిని మోయుట మేలా? ఇహమందు సమాధానమును పరమందును నిత్యజీవము ఇచ్చు మన ప్రభువైన యేసుక్రీస్తును మోయుట మేలా? ఆలోచించుకోవాలి. డబ్బు సంచిని మోయువారెంతటివారైనా చెడిపోవుదురని లేఖనాలలో దేవుడు మన జాగ్రత్త కొరకై వ్రాయించారు. సేవలో ఉన్నప్పుడు సేవ బాగుగా జరుగుటకు ధనం అవసరమే కాదనలేము. ప్రభువు తన కృప చొప్పున సేవకులకు తగిన విధంగా సహాయం చేస్తున్నారు. ఇది ఎవరూ కాదనలేని నిజం. ఆ ధనమే అధికమైతే అందులో అధికం వారి అవసరాలకు వాడుతూ ప్రభువు పనిలో వాడేది కొంత మాత్రమే ఉంటుంది. అసలు వారికి, కొసరు ప్రభువుకి. ఒకప్పుడు ఏమీ లేని, ఎందుకూ పనికిరాని వారమని చెప్పుకొనే అనేకులు నేటి దినాలలో ఎలా ఉన్నారో అందరకూ తేటగా తెలుసు. నేను వివరించక్కరలేదు. ఆనాటి సేవలో డబ్బు సంచి యూదా వద్ద ఉండుట వలన, ఆ సేవను యూదా కోరుట వలన దొంగతనం చేయుటకు అలవాటు పడ్డాడు, నాశనపాత్రుడైనాడు. దొంగతనమంటే యజమాని సొమ్మును కొంత కొంత యజమానికి అనుమానం రాకుండా తస్కరించడమే. మరి సేవకులకు డబ్బు ఎక్కడి నుండి వస్తుంది, ఏ పని చేసి లేక ఏ వ్యాపారము చేసి సంపాదిస్తున్నారు. ఆలోచించండి! అవి వారికి ప్రభువిచ్చు ఉచిత కృప మాత్రమే. ఒకవేళ వారినడిగితే మేము దేవుని పని చేస్తున్నామంటారు. మంచిదే కాదనము. దేవుని పని అంటే ఏమిటి? మునుపటి క్రైస్తవనాడులో కొంత వ్రాసాను. మరికొంత వివరణ ఇంకొకసారి వ్రాస్తాను. మేమేమి వ్రాసినా అది మనందరి ఆలోచనలు ప్రభుకై ఉండునట్లు చేయుటకే. ఇక యూదా విషయానికి వస్తే డబ్బు సంచి వలన సేవాభాగ్యం ఎలా కోల్పోయాడో చూద్దాము. అత్తరుతో ప్రభువును కడిగి ఆయన భూస్థాపనకు సిద్ధపరిచిన ఆమెను ప్రభువు మెచ్చుకున్నారు. కానీ యూదా ప్రభువుకు వ్యతిరేకముగా (దేవునికి ధనాశ ఎప్పుడును వ్యతిరేకమే) ఏమన్నాడో, ఎందుకలా ప్రభువుకు వ్యతిరేకమైన మాట మాటలాడుటకు తెగించాడో చూస్తే ధనాశే కారణం సుమా. యూదా - ఈ అత్తరెందుకు మున్నూరు దేనారములకు అమ్మి బీదలకు ఇయ్యలేదెను. యోహాను 12:5. ధనాశలో పడితే మనిషి మాటలెలా మారుతాయో అని భవిష్యత్ ఎరిగిన దేవుడు మనకొరకై వ్రాయించిన పై మాటే నిదర్శనం. పై మాటనందు యూదాకు బీదలపై ఎంతో శ్రద్ధ, ప్రేమ ఉన్నట్లు మాట్లాడుతున్నాడు. నేటి దినాలలో కూడా అనేకుల మాటలను ఆలకిస్తే మనకు అలాగే అనిపించవచ్చు. మానవులం కనుక అటువంటి మాటలలో కనపడు ప్రేమ ఎంతో నిజాయితీగా ఉందని భావిస్తాము. హృదయాంతరంగాలను ఎరిగిన దేవుడు ఏమని వ్రాయించారో చూసి గ్రహించుకొని, జాగ్రత్తపడి ప్రభువు ఇచ్చు మేలు పొందుదాము.

వాడీలాగు చెప్పినది బీదల మీద శ్రద్ధ కలిగి కాదు గాని వాడు దొంగయై యుండి, తన దగ్గర డబ్బు సంచి యుంచుకొని అందులో వేయబడినది ఎత్తికొని పోవుచు వచ్చెను. కనుక ఆలాగు చెప్పెను. (యోహాను 12:6)

ప్రియులారా! దేవుని మాటగా గల పై వచనం నేటి దినాలలో కూడా కొన్ని సంఘాలకు, వాటి నడిపింపుదారులకు, వర్తించదంటారా! యేసును పొందుట కంటే ఆయనను అనేకులకు తెలియజేసి రక్షణలోనికి నడిపించుటకంటే మనకు మేలుంటుందా. మనం ఈ లోకంలోనికి ఏమీ తేలేదనియు, ఏమీ తీసుకొని వెళ్లలేమనియు అనేకసార్లు చదువుతాం మరియు చెపుతాం. మరి మనము ఏమి కూర్చుకుంటున్నాం? ఏమి కూర్చుకొనుటకు ప్రయత్నిస్తాము? ఉదయం లేచిన దగ్గర నుండి రాత్రి పడుకొనే వరకు మన ఆలోచనలెటు వైపు వెళ్తున్నాయి? క్రీస్తు వైపా? ధనం వైపా? ఆలోచించుకోండి ప్రియులారా! యూదా జీవితం మనలో ఎవరికినీ మాదిరి కారాదు. అలా కారాదనే దేవుడు మనపై ప్రేమతో పరిశుద్ధ గ్రంథంలో యూదాను గూర్చి వ్రాయించి భద్రపరచారు. అది చదివి మనం మేలు పొందాలి. క్రీస్తుకు అనేక ఆత్మలను మన బ్రతుకు కాలంలో కూర్చాలి. దేవుడు మన బ్రతుకు కాలంలో చేసిన ప్రతి మేలుకు (భౌతిక సంబంధమైనవి) లెక్క అడిగే వారని గుర్తెరగాలి. సేవా ధనంలో యదార్థతతో కూడిన ఖర్చులుండాలి. దేవుడు నిత్యం మనందరిని గమనించేవాడు సుమా! సహాయం పొందిన సొమ్ము మన కష్టార్జితం కాదు. వృత్తి, ఉద్యోగాలతో సంపాదించినది కాదు. ప్రభువిచ్చిన ఉచిత కృప. ఆ కృప వలననే వేరొకరు వారి సహాయం మనకందిస్తున్నారు. దానిలో నిజాయితీ ఉంటే దేవుడు మనదైనది మనకిచ్చును. దేవుని కంటే ధనాన్నే ఆశిస్తే ఆయన ఊరకనే చూస్తూ ఉండే దేవుడు మాత్రం కారు.

**మోసపోకుడి దేవుడు వెక్కిరింపబడడు.**

**గలతీ 6:7**

దేవుడు తన కృపతో ఇచ్చిన సామర్థ్యం అనేక సహోదరులు పొందునట్లు చేయువారు వర్ధిల్లుదురు. అలా సహాయం పొందువారు సద్వినియోగం చేసుకొంటే వారు మరి బాగుగా వర్ధిల్లుదురు. దేవుని మోసం చేయలేము. భూమ్యాకాశములే మనమీద సాక్షులు. అవి లేకుండా వాటికి తెలియకుండా మనం ఎక్కడ తప్పుగా ప్రవర్తించగలం ఆలోచించండి. మనుష్యుల మధ్య రహస్యంగా ఉండటకు ప్రయత్నిస్తాము. భూమ్యాకాశాలే సాక్ష్యులైతే రహస్యం ఇంకెక్కడ. ఆయనకు మనపై సాక్ష్యం పలికేవి భూమ్యాకాశాలే. ఆయన గొప్పదేవుడు సుమా!

ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము; కొందరు దానిని ఆశించి "విశ్వాసము నుండి తొలగిపోయి" నానా బాధలతో తమ్మును తామే పొడుచుకొనిరి. (1 తిమోతీ 6:10).

మనందరమును ధనాన్ని ఆశింపక ప్రభువును ఆశించువారిగా ఉందాము.

ఆమెన్! (అట్లవునుగాక)


**RAMA REFRIGERATOR & AIR CONDITIONERS**

We undertake service, repairs & painting of all models

Refrigerators storewel & table locks Air-Conditioners filling, drawer locks, Greasier godrej funiture etc.,

We are keen to provide u services at attractive prices

Opp. 5th town Police Station, Visakhapatnam-7.
Cell : 98489 43727

**P. SRINIVAS**
(Ex. Employee Godrej)


**మేము దేవుని జతపనివారమై యున్నాము (1 కొరింథీ 3:9) 'క్రైస్తవనాడు' ను సంప్రదించుటకు జతపనివారు**

| | | |
|---|---|---|
| **వై.కె.రాజు**, 9849134647, 0891-6575527(రె) | **పాస్టర్ జాలాపాల్**, విజయవాడ, 9347728846 | **పాస్టర్ కె.సామ్యూల్‌రాజు**, 9393261632, తూ.గో.జిల్లా |
| **పాస్టర్ జె.స్టీవెన్**, 9848709352, ఆరిలోవ, విశాఖ | **జె.సుందరబాబు**, 0891-6943095 పాతగాజువాక | **డి. ఐజక్**, ఆరిలోవ కాలనీ, విశాఖ |
| **పాస్టర్ వి. ప్రసాద్‌పాల్**, అగనంపూడి, విశాఖ, 9396863828 | **పాస్టర్ ఎం.మోహన్‌పాల్**, 9949704202, పార్వతీపురం | **పాస్టర్ వరప్రసాద్**, 9849939375, విజయనగరం |
| **పాస్టర్ ఎం.భాస్కర్**, కడప, 9866368503 | **పాస్టర్ ఎన్.బి.అనుగ్రహం**, ఆర్.కె.పురం, విశాఖ, 9247279195 | **పాస్టర్ డానియేలు**, అరకు; **పాస్టర్ సామ్యేలు**, ఈతమానువలస |
| **పి.డేవిడ్‌రాజీవ్** టెక్కలి, 9347262030 | **కె. మరియరాజు, మేరీ కుమారి**, విజయవాడ, 98483-17653, 9866282900 | **పాస్టర్ పి. గమలీయేలు**, 9989369530 చంద్రయ్యపేట, శ్రీకాకుళం |
| **పాస్టర్ సి.హెచ్.సూర్యనారాయణ** చీపురుపల్లి, 08952283243 | **పాస్టర్ జెషురూన్**, రాజాం, పాలకొండ 9391671905 | **ఆర్.చందరరావు, ఈశ్వరమ్మ** పొందూరు, శ్రీకాకుళం |
| | **పాస్టర్ బి.ఎలీషా**, 0891-2601021, మధురవాడ | **పాస్టర్ కె.నిత్యానందం**, పాలఖండ్యాం, శ్రీకాకుళం |

**గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.**

# నిత్యజీవమిచ్చు బైబిలు నేర్చుకుందాం! నేర్పుదాం! ప్రభువు యిచ్చు మేలు పొందుదాం!!

## బైబిల్ ప్రాముఖ్యత




**జ్ఞానుల నాలుక మనోహరమైన జ్ఞానాంశములు పలుకును.** సామెతలు 15:2

నేటి దినాలలో అనేకులు బైబిలు నందు గల వచనాలు అర్థం కావట్లేదని, చాలా కష్టమని పలుకుట మనం నిత్యం వింటూంటాము. దానికి కారణము బైబిలు ఒక వ్యక్తి జీవిత చరిత్ర వలెనో, ఒక నవలలాగో ఉండకపోవుటయే అని గ్రహించగలము. బైబిలు దేవుని జ్ఞానగ్రంథమని, సృష్టికర్తయైన దేవుడు తన పిల్లలైన మానువులపై తనకు గల ప్రేమతో పరిశుద్ధ ప్రవక్తలతో వ్రాయించిన గ్రంథమని బైబిలు నమ్ము క్రైస్తవులు తలంచుట తప్పుకాదు సుమా!

బైబిలు దేవుని గ్రంథమని, అందు గల లేఖనాల పరమార్ధం మానవులందరును ఎరిగి తనను తెలిసికొందురని దేవుని ఉద్దేశ్యమై ఉన్నదియ. దేవుని ఉద్దేశాలను సంపూర్ణంగా ఎరుగుటకు దానిని దివారాత్రులు ధ్యానింప బద్ధులై యున్నాము. దేవుని ఉద్దేశాలను ఎరుగుట ఎలా? అలా బైబిలును పరిశోధిస్తే....

**కొంత ఇచ్చట కొంత అచ్చట యెహోవా వాక్యము మీకు వచ్చును. యెష 28:13**

దేవుడు తను చెప్పదలచుకొన్నది ఒకేచోట చెప్పరని, కొంత ఒకచోట, మరికొంత ఇంకొక చోట ఉంటుందని, వాటిని వెతికి చదివి గ్రహించి ఒక వరుసక్రమములో చదువునప్పుడే ఆయన ఉద్దేశ్యములు మనకు అవగాహనమగును. మన ఉద్దేశాలను అందులో జొప్పించరాదు. అది మనకు శ్రమ.

**ఆలోచన చెప్పువారు లేనిచోట ఉద్దేశ్యములు వ్యర్థమగును. ఆలోచన చెప్పువారు బహుమంది యున్న యెడల ఉద్దేశములు దృఢపడును. సామి 15:22.**

పై లేఖన భాగం మనం గ్రహిస్తే ఆలోచన చెప్పువారు లేకపోతే ఉద్దేశాలు అవి మానవులవైనా, దేవునివైనను వ్యర్థమగునని తెలుస్తుంది. **మనం దేవుని గూర్చి ఆలోచించునప్పుడు, దైవాలోచన కలిగి సత్యవాక్యమును సరిగా విభజించువానిగా ఉండవలెను.** లేనియెడల దేవుని వాక్యము కలిపి చెరుపబడి కుటుంబములకు కుటుంబములే నరక పాత్రులగుటకు అవకాశమెక్కువ. బైబిలు నానా సమయాలలోను సుమారు 40 మంది వ్రాసినట్లు ఎవరు ఏ కాలమందును వ్రాసినను అవన్నియును ఒకే వ్యక్తి (దేవుని శక్తి) ఉద్దేశ్యమైనట్లును, ఒక్క అర్థమే వచ్చునట్లును, దేవునిని సంపూర్ణముగా ఎరుగుటకు తోడ్పాటు కలిగించునట్లును కనబడును. బైబిలునందు గల 66 పుస్తకముల పరమార్థం పరమాత్ముని తెలుపు సులువైన మార్గము.

**దేవోక్తులు యూదుల పరము చేయబడెను. రోమా 3:2.**

దేవుని మాటలు యూదుల పలుకు దురని, వారిని దేవుడే ప్రత్యేక జనాంగముగా ఏర్పరచుకొన్నారని బైబిలు చదువువారికి తెలియని విషయం కాదు. అందు కారణంగా బైబిలు చదివి గ్రహించుటకు యూదుల రచనాశైలిని మనం గ్రహింపబద్ధులై యున్నాము. ఇశ్రాయేలీయులు వ్రాయునప్పుడు జరిగిన విషయం ముందుగా వ్రాసి, దాని వివరణ తరువాత వ్రాయుదురను సంగతి బైబిలు నందు మనకనేక చోట్ల కనిపించును. ఉదాహరణగా ఒక మాట చూద్దాం.

**జనముల కుటుంబములారా, యెహోవాకు చెల్లించుడి, మహిమ బలములను యెహోవాకు చెల్లించుడి. 1 దిన 16:28**

పై వాక్యము మనం చూస్తే ముందు యెహోవాకు చెల్లించుడి అని ఉంది. ఏమి చెల్లించాలో లేదు. తరువాత మహిమను, బలమును యెహోవాకు చెల్లించమని వ్రాయబడింది. ఇట్టి విధములైన మాటలతో కూడిన వివరణలు బైబిలు నందు అధికం. ఇవన్నియు మీరు గ్రహించారని నమ్ముతూ ఇక బైబిలునందు గల మొదటిదైన ఆదికాండము వివరణలోనికి వెళ్దాము.

దేవుని ఆత్మ మనందరకును తోడై ఉండి తన జ్ఞానాన్ని తెలుసుకొనుటకు తగిన సహాయం, జ్ఞానం దయచేయును గాక

– ఆమెన్ (అట్లవునుగాక)

## ఆదికాండము

**గమనిక : ఆదికాండంలో కొంత వివరణ, ఆదిమ హెబ్రీ గ్రీకు భాషలలో నుండి తర్జుమా చేయబడిన తెలుగు రిఫరెన్సు బైబిలు నుండి వ్రాయబడింది. చదువరులు గ్రహించగలరు.**

ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను. భూమి నిరాకారముగాను శూన్యముగాను ఉండెను.

ప్రియులారా పై వచన ప్రకారం దేవుడు మొదట ఆకాశములను, భూమి చేసినట్లు అనిపిస్తుంది. ఇచ్చట కొంత దేవుని వాక్యం మనకు ఇవ్వబడింది. మరికొంత వాక్యము బైబిలునందు సామెతలు గ్రంధమందు వ్రాయబడింది. ఆ వాక్యభావం గ్రహించుకొని మనం బైబిలును ఆలోచిస్తే దేవుని ఉద్దేశం స్పష్టమవుతుంది. భూమ్యాకాశములు అని తెలుగు బైబిలునందు వ్రాయుటను బట్టి భూమిని ముందు చేసినట్లు కాదు. సిద్ధసమాస సౌలభ్యం కొరకు రెండు పదాలు కలుపబడి భూమ్యాకాశములు అని వ్రాయబడింది. భూమి (ఏకవచనం) మరియు ఆకాశములు (బహువచనం) అని గ్రహించాలి. పై వాక్యప్రకారం ఆయన భూమిని, ఆకాశములను (ఎన్ని ఉండి ఉంటాయి) ఏవిధంగా చేశారో ఆ వివరణకై బైబిలునందు కొంత ఆదికాండము నందు, మరికొంత ఎచ్చట ఉంది అవి ఎందుకు చేయబడ్డాయి? వాటి ఉపయోగమేమిటి? అని దేవుని ఆలోచన గూర్చి తెలుసుకుందాము.

**యెహోవా వాక్కుచేత ఆకాశములు కలిగెను. కీర్తన 33:6**

దేవుడు పలుకగా ఆ పలుకువలన (మాటవలన) ఆకాశములు కలిగెనని తెలుస్తుంది.

**ఆయన నోటి ఊపరిచేత వాటి సర్వ సమూహము సృష్టింపబడెను. కీర్తన 33:6**

దేవుని నోట నుండి వచ్చిన ఊపిరి (జీవముగల వాయువు) చేత సృష్టింపబడినట్లు చూచాము. దేవుడు వాటినలా సృష్టించినను వాటికి "మానవులకున్నట్లు" స్వతంత్రత ఇవ్వలేదని, అందుకారణంగా అవి అన్నియు ఆయన ఆజ్ఞను నెరవేర్చుటలో ఎటువంటి ఆజ్ఞాభంగము చేయక ఒక క్రమంలో ఉంటూ నేటివరకూ దేవుని పిల్లలమైన మనందరకును తమ తమ లక్షణముల ప్రకారం సేవలందిస్తూ దేవుని ఆశీర్వాదమును పొందుచున్నాయి. దేవుని నియమాల్ని పాటించుటే ఆశీర్వాదము పొందుటకు కారణము. యెహోవాను స్తుతించుడి అంటే ఆయన చెప్పినది చేయమని అని అర్థం చేసుకోవాలి. ఏ యజమానునైనా స్తుతించుట అంటే నమస్కారములు వరుసగా పెట్టుట, పొగడుట కానేరదు. అట్లుచేసిన పనివారు జయమానులకు ఏవిధంగానూ లాభదాయకులు కానేరరు. యజమాని చిత్తము చొప్పున విని, గ్రహించి పని చేయు వారే యజమాని కిష్టులుగా ఉండుట లోకవిధితము. ఆవిధంగానే ఆలోచన కలిగి ఉండి దేవుని ఆశీర్వాదములు పొందుట మనకు మేలు.

సూర్యచంద్రులారా ఆయనను స్తుతించుడి. కాంతిగల నక్షత్రములారా మీరందరూ ఆయనను స్తుతించుడి. పరమాకాశములారా, ఆకాశము పైనున్న జలములారా ఆయనను స్తుతించుడి. యెహోవా ఆజ్ఞ ఇయ్యగా అవి పుట్టెను. అవి యెహోవా నామమును స్తుతించును గాక. ఆయన వాటిని **"నిత్యస్థాయువులుగా స్థిరపరిచి" యున్నాడు. ఆయన వాటికి "కట్టడ నియమించెను" ఏదియు "దానినతిక్రమింపదు".**

ప్రియులారా పై వాక్యం మీరు సొంతముగా చదివి గ్రహించాలని కోరుతున్నాను. భూమి, భూమికంటే అనేకరెట్లు పెద్దవైన నక్షత్రములు, ఆకాశ మహాకాశములు, వాయువులు, జలములు సమస్తమును ఆయన ఆజ్ఞను, ఆయన నియమించిన కట్టడను అతిక్రమించేటట్లు కనబడుట లేదు. స్వతంత్రులనుగా దేవుని పోలికలో చేయబడిన మానవులు మాత్రం ఆయన చెప్పి, వ్రాయించిన కట్టడలను అతిక్రమించుట సాధారణమైపోయింది. అందును బట్టి మానవ జీవితాలలో శాంతి సమాధానాలు కరువైపోవుట మనం తెలియని విషయం కాదు. మానవులు విజ్ఞానంతో తయారు చేసుకున్నవేవైనా ఉదా॥ విమానాలు, రైళ్ళు, బస్సులు, కారులు, షిప్పులు మొ॥నవి. వాటి వాటి సమయాలలో సక్రమంగా నడుస్తున్నాయా అంటి అవి ఎప్పుడు లేటే. రైలు పట్టాలపై నడవాలి, ఎన్నిసార్లు పట్టాలు తప్పుతున్నాయో మనకు తెలుసు. అలాగే విమానాలు, ఓడలు ఏవైనా సరే నియమం (కట్టడ) తప్పుతున్నట్లు మనకు బాగుగా తెలుసు. దేవుడు మనకై ప్రేమతో చేసిన సూర్యచంద్ర నక్షత్ర, గ్రహ సముదాయాలు, భూమి ఆయన నియమించిన కట్టడను ఏమాత్రమును ఒక్కక్షణం కూడా అతిక్రమించుట జరుగటలేదని మనకు తెలుసు. శాస్త్రవేత్తలు కూడా ఈ విషయమై అనేకసార్లు తెలియజేస్తున్నారు. దేవునిచే సృష్టింపబడినవి ఏ క్షణమైనా గతి తప్పితే ఆయన పిల్లలమైన సర్వమానవాళి క్షణాల్లో నశించిపోతుందని నేటి దినాలలో మనకు తెలియంది కాదు. అందును బట్టియైన సర్వాధిపతియైన దేవుని ఘనపరిచి స్తుతింప (ఆయన పనిచేయ) బద్దులమై ఉన్నాము.

**భూమిని ఆయన నరులకిచ్చియున్నాడు. కీర్త 115:16**

పై వచనం ప్రకారం దేవుడు తన పిల్లలైన మనకు భూమిని ఇచ్చియున్నారని నమ్మాలి. వ్రాయబడియున్న పై వచనం ప్రకారం భూమిపై తప్ప విశ్వంలో గల ఇతర గ్రహాలయందు నరులును లేనట్లు తెలుస్తుంది. శాస్త్రవేత్తలు ఎంత ప్రయాసపడినను వేరే గ్రహాలలో మనలాంటి జీవులున్నట్లు కనుగొలేక పోవుచున్నారు. దేవుని మాట అబద్ధకానేరదు. ఆయన మాటలు జీవనం గలవి.

**భూమి యెన్నటికిని కదలకుండునట్లు ఆయన దానిని పునాదులు మీద స్థిరపరిచెను. కీర్తన 104:5**

భూమికి పునాదులు ఉన్నవని, వాటిపై భూమిని దేవుడు స్థిరపరిచెనని పై వాక్యంలో మనకు తెలుస్తుంది. పునాది అంటే కట్టబడిన కట్టడాన్ని కదలకుండా, పడకుండా మోసేది అని మనకు తెలుసు. భూమి మహావేగంతో సూర్యుని చుట్టూ తిరుగుచున్నదని తెలుసు. వేగంగా ప్రయాణించు విమానంలో ఉన్నవారును గాని, రైలులో ఉన్నవారును గాని ఎటువంటి కుదుపులు లేకుండా హాయిగా ప్రయాణిస్తారు. అందుకు కారణం అవి స్థిరంగా వేగాన్ని తట్టుకొని ఉండేట్లు చేయబడిన వాటి నిర్మాణమే. వాటి అంతర్భాగాన ఉన్న లోహపు పరికరాల బిగింపు సామర్థ్యం వాటిని స్థిరంగా ఉంచి నడుస్తున్నప్పుడు అవి భాగాలుగా విడిపోకుండా ఉంచుటకు కారణమవుతున్నాయి.

**నిశ్చలములై భూమికి "పునాదులు" గా ఉన్న పర్వతములారా, మీకా 6:2**

**ఆయన భూమిని నీళ్ళ మీద పరిచినవాడు. కీర్తన 136:6**

**భూమియు దాని సంపూర్ణతయు లోకమును దాని నివాసులును యెహోవావే. ఆయన సముద్రముల మీద దానికి "పునాది వేసెను". ప్రవాహ జలముల మీద దాని "స్థిరపరిచెను." కీర్తన 24:1,2**

పై దేవుని మాటలు మీరు చూచారని చదివి గ్రహించుకున్నారని నా నమ్మకం. భూమిని, ఆకాశములను, అందున్న నక్షత్ర గ్రహ సముదాయములన్నియు ఆయన చేతి పని అని తెలుసుకున్నాము. భూమి నరులకు ఆయన ఇచ్చియున్నాడనియు తెలుసుకున్నాము. అందువలన భూమి మనకు కావలసినవన్నియు ఆహారము కొరకును, ఆరోగ్యము కొరకును ఇస్తుంది. విజ్ఞానంతో మానవులు ఏమి కనిపెట్టినను అవన్నియు భూమి నుండి లభించు పదార్ధములే సుమా!

**భూమి తన మీద తరచుగా కురియు వర్షమును త్రాగి యెవరి కొరకు (మన కొరకు) వ్యవసాయము చేయబడునో వారికనుకూలమయిన పైరులను ఫలించుచు "దేవుని ఆశీర్వచనము" పొందును. హెబ్రీ 6:7.**

ప్రియులారా భూమి వలన అనేక విధాలుగా లబ్ధి పొందుచున్న మనము ఏవిధంగా ఆలోచిస్తున్నాము. వాటిని మన కొరకు దేవుడు చేస్తే అవి వాటి విధులను చక్కగా క్రమం ప్రకారం నిర్వర్తిస్తున్నాయి. మనం ఆయన కోసం కాదంటారా? మన విధులను ఆయన కోసం చక్కగా నిర్వర్తిస్తున్నామా? మనకై మనం వేసుకోవాల్సిన అత్యుత్తమ ప్రశ్న ఇది, కాదనగలరా? ఆలోచించండి! మనలను గూర్చియు మనము ఎవరి కోసమను సంగతిని గూర్చియు బైబిలు నందు వ్రాయబడిన దేవుని ఉద్దేశాన్ని చూడబద్ధులై యున్నాము.

**తన ప్రియునియందు (యేసుక్రీస్తునందు) తాను ఉచితముగా మనకను గ్రహించిన తన కృపా మహిమను కీర్తి కలుగునట్లు, తన చిత్త ప్రకారమైన దయా సంకల్పము చొప్పున, యేసు క్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై, మనలు ముందుగా "తన కోసరము" నిర్ణయించుకొని, మనము తన యెదుట పరిశుద్ధులమును నిర్దోషులముమై యుండవలెనని "జగత్తు" (సృష్టి) పునాది వేయబడక మునుపు "ప్రేమచేత" ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను. (ఎఫెసీ 1:4-7)**

దేవుడు మనలను కుమారులుగా స్వీకరించుట కొరకు ప్రణాళిక సృష్టిని చేయక మునుపు అనగా పునాది కూడా వేయక మునుపే నిర్ణయించుకొన్నట్లు చూశారు. అంతటి మహిమాన్విత ప్రేమమూర్తిని ఏమని వర్ణించగలము. మన కోసం ఆయన చేసిన ఈ మహా విశ్వసృష్టి ఎంత గొప్పదో ఈనాటి శాస్త్రపరిజ్ఞానం వలన కొంత తెలుసుకోగలుగుతున్నాము. ఆదికాండం మొదటి వచనం ప్రకారం భూమ్యాకాశాలను దేవుడెందుకు చేశారో అనే దానికే ఇంత వివరణ (ఇదియు కూడా కొంతే) ఉంటే మిగతా వాటికి ఎంత ఉంటుందో, ఆయన జ్ఞానమెంతో, ఆలోచిస్తూ మరవగాహనమైన తేజస్సులో వసించుచు అమరత్వం గలవాడై యున్న దేవుని ఎరుగుటకు ఆయన జ్ఞాన గ్రంథమైన బైబిలును మరింత ధ్యానిస్తూ ముందుకు సాగుదాము. ప్రభువు మనందరకును అటువంటి జ్ఞానాన్ని గ్రహించు శక్తిని దయచేయును గాక!

ఆమెన్! (అట్లవును గాక) – మా కొరకు ప్రార్ధన చేయుడి.

*(మిగతా తరువాయి సంచికలో)*

'క్రైస్తవనాడు' పత్రిక కొరకు సంప్రదించండి:
ప్రతిరోజూ ఉదయం 8 గం॥ నుండి రాత్రి 8 గం॥లోపు
సెల్: 9866113513

క్రిస్మస్ సందర్భంగా
హోల్‌సేల్ రేట్లకే రిటైల్ అమ్మకం
నమ్మకమైన ధరలలో నాణ్యమైన వస్త్రాలు
చందన శారీ హౌస్
మెయిన్‌రోడ్, కంచరపాలెం, విశాఖపట్నం-8.
ఫోన్: 2558861, 6450790

## క్రైస్తవ్యం మతమా? మార్గమా?

మతం బలవంతమైతే మనిషి మనసు బలహీనమవుతుంది
మనస్సాక్షి దెబ్బతిని దేవుడిచ్చిన ఆయుష్షు తగ్గిపోతుంది
మత ప్రచారముపై విమర్శలు కాదు ముఖ్యం
మనిషి మనసులో మార్పు తేవడం ముఖ్యం
మతం మమతలేనిదై మానవత్వాన్ని దెబ్బతీస్తోంటే
మనుషుల మనోనేత్రములు గ్రుడ్డివై మారణహోమం సృష్టిస్తోంటే
మానవ సమాజం మనస్తాపం చెంది ముక్క చెక్కలైపోదా?
మతోన్మాదంతో మతిభ్రమించిన మనుషుల చేష్టలు కీడుకే కాదా?
రంగు రంగుల దుస్తులతో అవతరిస్తూ, అంతరంగాన్ని పాడుచేస్తూ
మనుషులను దేవుళ్లను చేస్తూ, దేశాన్ని రక్తపాతం చేస్తూ
మత యుద్ధమనే పేరుకు బదులుగా పవిత్ర యుద్ధమంటే
మానవ మనుగడ పాడై మంట కలిసిపోదా?
మతం మనిషికి మత్తు కాకూడదు
మతం మనిషి మరణానికి కారణం కాకూడదు
మతం అర్థం కాని భౌతికం, మత ఫలితం తీరని నష్టం
అందుకే అది కావాలి మార్గం, నిత్యజీవమందించే దైవ మార్గం
మార్గం ఆధ్యాత్మికం, మనిషి పట్ల అది దైవ చిత్తం
ఆధారాలు కలిగిన దైవమార్గంలో దాగుంది మనిషికి మోక్షం
మతం జీవంలేని ఆచారాలతో కూడిన అబద్ధం
మార్గం జీవం కలిగిన క్రియలతో కూడిన నిజం
మనిషి మతంలో నిత్య నాశనముంది. అది నరకం
దైవమార్గంలో నిత్య సంతోషముంది. అది పరలోకం
మతం మనిషికి అనవసరం
మార్గం మనిషికి అత్యవసరం
మతం వట్టి మాటలు మాట్లాడే మట్టి మనుషులది
మార్గం మనుష్యుల పాపము కొరకై మరణించి, తిరిగి లేచి నిత్యజీవమొసగిన క్రీస్తుది
మానవ సమాజమా నీకు మతమా? మార్గమా?
ఏది కావాలో నీవే నిర్ధేశించుకో

Adt. -రెవ. మాదం భాస్కర్, కడప జిల్లా


## క్రైస్తవనాడు ప్రత్యేకతలు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

- ☞ బైబిలునందు మీకు గల సందేహాలకు జ్ఞానులచే సమాధానాలు
- ☞ ఆసక్తిగల యువతకు పత్రిక డిస్ట్రిబ్యూషన్ ఇచ్చి సహకరించుట.
- ☞ మీ ప్రాంతాల సామాజిక వార్తలను పంపితే ప్రచురించుట.
- ☞ మీ వివాహ ప్రకటనలు ఉచితంగా ప్రకటించుట.
- ☞ మీ ప్రాంతాలలో గల క్రైస్తవుల సమస్యలు తెలియజేస్తే స్పందించుట
- ☞ మీ సంఘాలలో జరిగే కార్యక్రమాలు మా వీలును బట్టి కవరేజీ చేయుట
- ☞ ప్రభువునందు మీరు పొందిన మేలు ప్రకటించుట
- ☞ సంఘాలలో జరిగే కార్యక్రమ వివరాలు ప్రకటించుట
- ☞ క్రైస్తవ ఆధ్యాత్మిక సందేశాలు ప్రచురించుట

ఆఫీస్ : 17-108, సంజయ్‌గాంధీ కాలనీ, దుర్గాలయం వెనుక,
హనుమంతువాక జంక్షన్, విశాఖపట్నం - 530 040,
సెల్ : 9849134647, 9393121588, 9866113513
ఫోన్ : (0891) 6575527

క్రైస్ట్ ద కింగ్ ఆఫ్ కింగ్స్ మినిస్ట్రీస్ నిర్వహించు

# క్రిస్టియన్ ఎడ్యుకేషన్ సెమినార్

(సండేస్కూల్ టీచర్ ట్రైనింగ్)

తేదీలు : 7, 8, 9 డిసెంబరు 2006
సమయం : ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5 గంటల వరకు
స్థలం : స్పిరిట్ ఆఫ్ క్రైస్ట్ కమ్యూనిటీ చర్చి
8-4-103, అశోక్‌నగర్, పాతగాజువాక,
విశాఖపట్నం-26

రిసోర్స్ పర్సన్స్ : **రెవ. మధుసూదన్ దాస్**
సెక్రటరీ ఇ.ఎఫ్.ఐ మిషన్స్
సిస్టర్ **హెప్సిబా శుభాకర్**
బ్రదర్ **సామ్‌పాల్**
వర్షిప్ లీడర్ సింబల్స్

ఎవరికి? సండేస్కూలు సూపరింటెండెంట్స్, సండేస్కూలు టీచర్లు, క్రైస్తవ పరిచారకులు, యవ్వనస్థులు ఎల్లరూ ఆహ్వానితులే

రిజిస్ట్రేషన్
లోకల్ రూ.200/-
నాన్‌లోకల్ రూ.300/-

For Details :
**Pastor M. Subhakar**
Christ the king of kings ministries
#8-4-103, Ashok Nagar, Old Gajuwaka, Visakha-26.
Cell : 9396513370

## TWO WORLDS INSTITUTE OF THEOLOGY AND HIGHER EDUCATION

A PART OF CHRIST THE KING OF KINGS MINISTRIES

'మేము మమ్మును గూర్చి ప్రకటించుకొనుటలేదు గాని, క్రీస్తు యేసును గూర్చి ఆయన ప్రభువనియు, మమ్మును గూర్చి, యేసు నిమిత్తం మేము మీ పరిచారకులమనియు ప్రకటించుచున్నాము (2 కొరింథీ 4:5)
'సర్వలోకమునకు సర్వసృష్టికి వెళ్లి సువార్తను ప్రకటించుడి' అను క్రీస్తు ఆజ్ఞను నెరవేర్చగోరు వారికి **శుభవార్త**
వేదాంత విద్య అభ్యసించుటకు గాను, మా కాలేజీ నందు
C-th, Dip.Min. కోర్సులు అందించుచున్నాము.
అర్హత : 16 సంవత్సరాలు నిండి 10వ తరగతి పాసై, రక్షణ అనుభవం కలవారై యుండి సేవా దృక్పథము కలిగియుండి ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులు కావలెను.
C-th : 1 సంవత్సరం
Dip.Min. : 2 సంవత్సరాలు
మీడియం : ఇంగ్లీషు, తెలుగు
నూతన సెమిస్టర్ డిసెంబరు 1 నుంచి ప్రారంభించబడును.
అప్లికేషన్‌ల కొరకు రూ.100/-లు ఎం.ఒ పంపి పొందగలరు.
గమనిక : వేదాంత విద్య ఉచితం

శిక్షణ పొందిన కాపరిగా, సువార్తికునిగా, బోధకునిగా, క్రైస్తవ విలువలను తెలియజేయు విశ్వాసిగా నుండగోరు మీ కలలను నెరవేర్చుకొనండి.

వివరములకు :
The Registrar,
TWO WORLDS INSTITUTE OF THEOLOGY HIGHER EDUCATION
Christ the king of kings ministries
#8-4-103, Ashok Nagar, Old Gajuwaka, Visakha-26.
Ph: 0891 2513370, 08924 320370, 9396513370
E-mail : subhakar4christ@yahoo.com


## టి.వి. లో క్రైస్తవ ప్రసంగాలు

**ఆదివారం**
ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో పి. సతీష్ కుమార్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**సోమవారం**
ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో కె.ఆర్. సింగ్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో పి. జోషి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు


**మంగళవారం**
ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జోయల్ జశ్వంత్ గుమ్మడి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో యు.సోలోమోను ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జాషువా డాన్యియల్ ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
తేజ టి.విలో టి.డి. ప్రసన్న కుమార్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**బుధవారం**
ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాన్ లాజసర్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో సుదర్శన్ పి.జ్యోతి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జోసెఫ్ కిషోర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**గురువారం :**
ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జి. ఎస్తేర్ రాణి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో పి.జె. స్టీఫెన్‌పాల్ ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో క్రీస్తుజ్యోతి ఆశ్రమం (ఆర్.సి.ఎం) ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**శుక్రవారం**
ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు

**శనివారం**
ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జి. మోషేష్ చౌదరి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో దైవవాక్కి (ముత్తంగి) ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో యజ్ఞమూర్తి వేణుగోపాల్ ఉదయం 6-30 నుంచి 7గంటల వరకు
తేజ టి.విలో జి. శామ్యూల్ ఉదయం 6 నుంచి 6-30 వరకు
తేజ టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
ఈ-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 8-30 నుంచి 9 గంటల వరకు




# 50వ జన్మదినాన కూడా మందిరం ప్రతిష్ఠించిన....

(మొదటి పేజీ తరువాయి...)

ఆయనలాంటి సేవకులు, సహాయ పరులు అనేకులండవచ్చు గాక, కష్టాలు చెప్పిన వెంటనే స్పందించే క్రీస్తుయేసు మనసు డా॥ జాన్‌పీటర్‌కుండుట, ఆయన ఆధ్వర్యంలో క్రీస్తునందు బలపడువారికి ఎంతో ఆశీర్వాదము, అనేకులకు ఆశ్చర్యకారణం. కాదనలేని నిజమిది. అనేక చోట్ల సజీవ సాక్షులుగా క్రీస్తును ప్రకటించు వారే దానికి నిదర్శనం. తను ఇంతటి కార్యాలు ప్రభువైన యేసుక్రీస్తు కృపను బట్టియు, ఆయన చూపిన ప్రేమలో కొంతైనా కలిగియుండాలనే తలంపుతో చేస్తున్నానని చెప్పుట ఆయనకు క్రీస్తునందు గల వినయ మనసుకు తార్కాణం. ఆయన చేసినది, చేస్తున్నది కొంతే అందామా, అంటే అట్లనరాదు. ఇప్పటి వరకు ఆయన చేసిన కార్యాలు ఎన్నో. వాటినన్నిటిని తగు సమయమందు వివరించుటకు ప్రభువు అవకాశం ఇస్తారని ఆశిస్తున్నాము.

కొన్నయినను వివరించాలనే సత్సంకల్పం మీ, మా క్రైస్తవనాడుది. క్రీస్తునందు ప్రసిద్ధులైన బిషప్ డా॥ కె. జాన్ పీటర్ నా అన్నయ్యకు చిననాటి స్నేహితులవుట వలన నేను నోరారా అన్నయ్య అని పిలుచుట నాకెంతో ఆనందాన్ని ఇస్తోంది. ఆయన 'క్రైస్తవ నాడు' ఎడిటర్‌గానూ, క్రీస్తునందు సహోదరునిగానూ ఆదరిస్తున్న విధానానికై దేవునికి స్తోత్రములు.

ఆయన పక్షపాతము లేనివారు. తన యొద్దకొచ్చే వారందరినీ సమానముగా చూచు క్రీస్తు మనసు కలవారు. ఆపన్నులను ఆదుకొనే ఆదర్శవంతులు. ఆయన ఇటువంటివెన్నో జన్మదినాలు క్రీస్తునందు జరుపుకోవాలని క్రైస్తవనాడు ఆశిస్తోంది. క్రీస్తునందు ప్రసిద్ధులైన వారందరూ ఆయన వలే సేవకులను బలపర్చితే సువార్త వేగిరంగా విస్తరిస్తుంది. సువార్త వేగముగా ప్రబలుటకంటే క్రీస్తుకు మనము చేయు మేలు ఉంటుందా? క్రీస్తు చేయమన్న "పని" ఇదొక్కటే కదా. ఆ పని చేయువారు మాత్రమే జీతానికి పాత్రులు. క్రైస్తవులలో బిషప్ డా॥ కె. జాన్‌పీటర్ వలె సేవాతత్పరత గలవారిని గూర్చి మాకు తెలియజేయగలరు. వారిని, వారి జీవిత విశేషాలను కూడా మీ, మా క్రైస్తవనాడు ప్రకటిస్తుంది. పత్రికను అనేకులకు మేలుకరంగా తీర్చిదిద్దునట్లు మా కొరకు మీ సంఘాలలో ప్రార్థించాలని మా విన్నపం. ప్రార్థిస్తారు కదూ!

\- ఎడిటర్

## నెలవ్యవధిలో 3 మందిరాల ప్రతిష్ట

### యేసుక్రీస్తు ప్రార్ధనా మందిరం

కొత్తవలస, పాస్టర్: ఎ.జాన్ భూషణం

### ఫెయిత్ హోమ్ ప్రార్ధనా మందిరం

పరవాడ, పాస్టర్: వై. డేవిడ్ రాజు

### యేసుక్రీస్తు ప్రార్ధనామందిరం

లంకధర్మవరం, పాస్టర్: ఐజక్

*నెలవ్యవధిలో 3 మందిరాల ప్రతిష్ట మరియు కొత్తవలసలో 4 రోజుల సువార్త కూటములు జరిగించుట బిషప్ డా. కె॥ జాన్‌పీటర్‌కే చెల్లును. మీ, మా క్రైస్తవనాడు ఆవిర్భవించిన తరువాత వరుసగా రెండవసారి పైవిధంగా వ్రాయుటకు అవకాశం కల్పించిన డా॥ కె. జాన్‌పీటర్ కార్యదీక్షా దక్షతను గూర్చి ఎంత వ్రాసినను తక్కువే సుమా. యెహోవా ఉత్తముడని రుచి చూచి తెలుసుకోమని దేవుని గూర్చే వ్రాయబడిన గ్రంథమైన బైబిలును కలిగినవారము, దేవుడే తనను రుచిచూచి తెలుసుకోమన్నప్పుడు మానవుని గూర్చి రుచి చూడకుండా ఏమియూ పలుకరాదు. అట్లు పలుకుట వాక్యవ్యతిరేకమే సుమా! వాక్యానికి వ్యతిరేకులమై మనమేమియూ చేయలేము. డా॥కె.జాన్‌పీటర్‌ను గూర్చి మాట్లాడువారునూ, తలచువారునూ ఆయన ప్రార్ధనాపూర్వక జీవితాన్ని గురించి, వ్యక్తిత్వాన్ని గురించి, ఆయన ప్రేమను గురించి తెలుసుకోవాలంటే రుచిచూడవలసిందే! వర్ణింపశక్యం కాదు. అటువంటివారు ఎవరైననూ తెలుసుకొనుటకు వచ్చి చూడవలసిందే! వచ్చి చూడుడి... ఆయన చేయు ఆశ్చర్యకార్యములు చూచి, మనమును అలా చేయుటకు ప్రేరేపింపబడాలని ఆశిస్తున్నాము. ఆయనను గూర్చి ఆయన సేవాతత్పరతను గూర్చి, సేవకులను బలపరుస్తూ క్రీస్తునందు వారిని నడుపు విధానమును గూర్చి ముందు ముందు రాబోయే మీ, మా క్రైస్తవనాడులో వివరించుటకు ప్రయత్నిస్తాము. చదివిన అనేకులు ప్రేరేపింపబడి క్రీస్తు సేవకులకు సంపూర్ణ సహకారమందించు వారిగా మారుటకు అవకాశముంటుందనే సదుద్దేశముతో బిషప్ డా॥ కె. జాన్‌పీటర్ స్థాపించి, నిర్వహిస్తున్న యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ వారి కార్యక్రమాలు వివరించాలనే సంత్సంకల్పం మీ, మా క్రైస్తవనాడుది. మా కొరకు మీరును ప్రార్థించండి.*

*ఎవడును అతిశయపడ వీలులేదు. మరియు వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్‌క్రియలు చేయుటకై మనము క్రీస్తు యేసు నందు సృష్టింపబడినవారమై ఆయన చేసిన పనియైయున్నాము. (ఎఫెసీ 2:10).*






Printed & Published and Edited, Owned by Y. Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction, Behind Durga Temple, Visakhapatnam - 40, Andhrapradesh, Ph : 9849134647, printed at Vinay Off-set printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam -20